కీసరలో సమస్యలు పరిష్కరించాలి

ఎంపీ ఈటల రాజేందర్‌ను కలిసిన కీసరవాసులు

కీసర, సెప్టెంబర్ 28: కీసరలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ శనివారం స్థానికులు పంబాల సత్యనారాయణ, మాధవిలతలు బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు నల్లా వెంకట్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎంపీ ఈటల రాజేందర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక నేతలు తదితరులు పాల్గొన్నారు.

అందరి సహకారంతో నాగారం అభివృద్ధి

కౌన్సిల్ సమవేశంలో మాట్లాడుతున్న చైర్మన్ చంద్రారెడ్డి

మేడ్చల్ కలెక్టరేట్, సెప్టెంబర్ 28: అందరి సహకారంతో నాగారం మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నామని మున్సిపల్ చైర్మన్ కౌకుంట్ల చంద్రారెడ్డి అన్నారు. శనివారం మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్ అధ్యక్షతన కౌన్సిల్ సమావేశాన్ని నిర్వహించారు.20 వార్డుల్లో సీసీ రోడ్లు, అంతర్గత మురికి కాలువ పనులను రూ. 6 కోట్ల 50 లక్షలు కేటాయిస్తూ తీర్మానం చేశారు.కార్యక్రమంలో వైస్ చైర్మన్ మల్లేష్‌యాదవ్, కమిషనర్ రాజేందర్‌కుమార్, మేనేజర్ చంద్రశేఖర్, డీఈ రఘు, కౌన్సిలర్లు, కో-అప్షన్ సభ్యులు, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ కార్యాలయాల్లో ఇంకుడు గుంతల ఏర్పాటు

కౌన్సిల్ సమావేశంలో మాట్లాడుతున్న మున్సిపల్ చైర్‌పర్సన్ ప్రణీత శ్రీకాంత్‌గౌడ్

మేడ్చల్ కలెక్టరేట్, సెప్టెంబర్ 28: ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల్లో ఇంకుడు గుంతలను ఏర్పాటు చేస్తామని దమ్మాయిగూడ మున్సిపల్ చైర్‌పర్సన్ వసుపతిప్రణీత శ్రీకాంత్‌గౌడ్ అన్నారు.మున్సిపల్ కార్యాలయంలో శనివారం చైర్‌పర్సన్ అధ్యక్షతన కౌన్సిల్ సమావేశాన్ని నిర్వహించారు. ప్రగతి నగర్ నుంచి ఐకాం కంపెనీ వరకు రూ. 40లక్షలతో బీటీ రోడ్డు, సీసీ రోడ్లకు రూ. 35 లక్షలు, ట్రాక్టర్, ఆటోల రిపేర్, సిబ్బందికి వస్తువులు కొనుగోలుకు నిధులు కేటాయిస్తూ కౌన్సిల్ తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ నరేందర్‌రెడ్డి, కమిషనర్ నాగమ ణి,డీఈ చిరంజీవులు, మేనేజర్ వెంకటేశం,కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు, అధికారులు, సిబ్బంది తదితరులు సాల్గొన్నారు.

రుణాలు ఇచ్చి రైతులకు అండగా ఉంటాం

మాట్లాడుతున్న చైర్మన్ రామిడి ప్రభాకర్‌రెడ్డి

కీసర, సెప్టెంబర్ 28: కీసర ప్రాథమిక సంఘం కార్యాలయం నుంచి రైతాంగానికి స్వల్ప, దీర్ఘకాలిక రుణాలను ఇచ్చి ఆదుకుంటున్నామని సంఘం చైర్మన్ రామిడి ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. ప్రాథమిక సహకార సంఘం కార్యాలయం ఆవరణలో శనివారం సహకార సంఘం మహాజనసభ కార్యక్రమాన్ని నిర్వహించారు. సంఘంలో ప్రతి సంవత్సరం రైతులకు ఎన్ని రుణాలు ఇచ్చారు, ఎంతమందికి రుణమాఫీ వచ్చింది, రుణాలు తీసుకున్న రైతులు ఎన్ని డబ్బులు చెల్లించిన విషయాలపై చర్చించారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ బుచ్చిరెడ్డి, సహకార సంఘం డైరెక్టర్‌లు శ్రీనివాస్‌రెడ్డి, మల్లేశ్, ధర్మ, చిన్న అంజిరెడ్డి, భూపాల్‌రెడ్డి, సీఈఓ కృష్ణారెడ్డి, రైతులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

రామంతాపూర్,సెప్టెంబర్ 28: నాచారం డివిజన్‌లోని కార్తికేయనగర్‌లోని వీధినంబర్ 10 సీసీ రోడ్డు పనులను శనివారం కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ 40 మీటర్ల సీసీ రోడ్డు పనులు పూర్తి చేస్తున్నామన్నారు. డివిజన్ సమస్యల పరిష్కారానికి ఎప్పటికప్పుడు కృషి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈ స్రవంతి,వర్క్ ఇన్‌స్పెక్టర్ విజయకుమార్ నాయకులు కట్టబుచ్చన్న గౌడ్,దాసరి కర్ణ,కెప్టెన కృష్ణ,లడ్డు తదితరులు కాలనీ ప్రతినిధి మల్లారెడ్డి పాల్గొన్నారు.

సీనియర్ సిటిజన్ గుర్తింపు కార్డుల పంపిణీ

రామంతాపూర్,సెప్టెంబర్ 28: నాచారం సీనియర్ సిటిజన్స్‌కు జీహెచ్ఎంసీ కమిషనర్ జారీ చేసిన ఐడీ కార్డులను శనివారం నాచారం లోజరిగిన సమావేశంలోకాప్ర డిప్యూటీ ప్రాజెక్ట్ ఆఫీసర్ దామోదర్‌రెడ్డి సీనియర్ సిటిజన్స్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎంటీ నగర్ సీనియర్ సిటిజన్స్ అధ్యక్షులు రాం కోటేశ్వర్‌రావు,ఆర్ . మోహన్‌రెడ్డి,జి. సావిత్రి,ప్రేమ్‌కుమార్‌గౌడ్,పి. సాయిబాబా,శ్రీశైలం,వి.నాగేశ్వర్,యాదగిరి,పి. సత్యనారాయణ, విజయకుమార్, పోచ య్య గౌడ్,యదయ్య,దానయ్య,నాగరాజు,సువర్ణ,ఉమారాణి,సోమ య్య తదితరులు పాల్గొన్నారు.

అట్టహాసంగా విశేశ్-2024 ముగింపు

మేడ్చల్: తమ నవ కల్పన ఆలోచనలకు వాస్తవ రూపం కల్పించి రెండు రోజుల విశేశ్-2024 ప్రాజెక్టు ఎక్స్‌పోని విద్యార్థులు సుసంపన్నం చేశారని ఎంఎస్ఎంఈ బాలానగర్ శాఖ సహాయ సంచాలకులు కేసీ చౌదరి అన్నారు. మైసమ్మగూడలోని మల్లారెడ్డి ఇంజనీరింగ్ కళాశాల మెయిన్ క్యాంపస్‌లో శనివారం విశేశ్-2024 ముగింపు కార్యక్రమం అట్టహాసంగా జరిగింది. ఈ సందర్భంగా చౌదరి మాట్లాడుతూ ఉత్తమ ప్రాజెక్ట్‌లు రూపొందించిన విద్యార్థులకు ప్రాజెక్టులు మెరుగుపరిచి ఎంఎస్ఎంఈ వారు నిర్వహిస్తున్న స్మార్ట్ ఇండియా హ్యాకథాన్ 4.0 పోటీ పడటానికి అవసరమైన శిక్షణ సహకారం అందిస్తామన్నారు. ఔత్సాహిక విద్యార్థులు వివిధ కళాశాలల నుంచి దాదాపు 500లకు పైగా ప్రాజెక్ట్‌లు రూపొందించి పోటీల్లో పాల్గొనగా ఉత్తమ ప్రాజెక్ట్‌లు రూపొందించిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలతో పాటు లక్ష రూపాయల వరకు నగదు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ రామస్వామి రెడ్డి, డాక్టర్ సుదర్శన్ రెడ్డి, దీనబాబు, శివప్రసాద్, విద్యార్థులు పాల్గొన్నారు.

ముగింపులో విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేస్తున్న చౌదరి

ఉద్యమకారులకు రూ.30వేల గౌరవ వేతనం ఇవ్వాలి

జవహర్‌నగర్, సెప్టెంబర్ 28: తెలంగాణ తొలి, మలిదశ ఉద్యమకారులకు రూ. 30వేల గౌరవ వేతనం అందజేస్తూ, ప్రభుత్వం ఇస్తామన్న 250గజాల ఇంటిస్థలంలో ఇంటి నిర్మించి ఇవ్వాలని ప్రజాసంఘాల నేతలు, ఉద్యమకారులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జవహర్‌నగర్ కార్పొరేషన్ దళితభవన్‌లో ఉద్యమకారుల సమితి నాయకుడు సింగరాయగౌడ్ ఆధ్వర్యంలో ఉద్యమకారుల సమస్యలపై ప్రజాసంఘాల నేతలు, ఉద్యమకారులతో రౌండ్‌టేబుల్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఉద్యమకారులు మాట్లాడుతూ ఉద్యమకారుల సంక్షేమబోర్డును ఏర్పాటు చేసి ప్రభుత్వం ప్రకటించే పథకాల్లో మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. వ్యాపారం చేసుకోవాడానికి 1కోటి రూపాయల ఆర్థికసాయం అందజేసి, రూ.20లక్షల వరకు ఆరోగ్య బీమాను అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో షేక్‌షావలి, యాదగిరి, మల్లేష్, చంద్రమౌళి, జాన్, సావిత్రి, మబ్బుబాలు, సీతక్క, ఉపేంద్ర, యాకస్వామి, నర్సయ్య, ఆశయ్య కొన్నె వేణు తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ప్రజాసంఘాల నేతలు, తెలంగాణ ఉద్యమకారులు

జర్నలిస్టుల ఇండ్ల స్థలాల సాధనకు కృషి

నేరేడ్‌మెట్, సెప్టెంబర్ 28: జర్నలిస్టులకు ఇండ్ల స్థలాల సాధనకు ప్రెస్ అకాడమి,జిల్లా నాయకుల సూచనల మేరకు మల్కాజిగిరి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో శనివారం వాయుపురిలోని ఓ ఫంక్షన్‌హాల్లో నియోజకవర్గ జర్నలిస్టుల సమావేశం ఏర్పాటు చేశారు.అర్హులైన జర్నలిస్టుల వద్ద ఇండ్ల స్థలాల కోసం దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రెస్ అకాడమీ రూపొందించిన నిబంధనల మేరకు మల్కాజిగిరిలో పనిచేస్తున్న ప్రతి విలేకరికి న్యాయం జరిగే విధంగా కృషి చేస్తామని తెలిపారు. ఈకార్యక్రమంలో మల్కాజిగిరి ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు జార్జీ విల్సన్, బాలాజీ గౌడ్, గిరిగౌడ్, అక్కల రాజు గౌడ్, మహేష్ గౌడ్, మల్లేష్ గౌడ్, మురళి యాదవ్, పాండుగౌడ్, అనబత్తల రమేష్, సువర్ణ, గడ్డమీద సాయికుమార్ గౌడ్ పాల్గొన్నారు.

జర్నలిస్టుల నుంచి దరఖాస్తులను స్వీకరిస్తున్న ప్రెస్‌క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు

అట్టహాసంగా లక్ష్య-2024



పట్టాలను ప్రదానం చేస్తున్న ముఖ్యఅతిథులు

శామీర్‌పేట, సెప్టెంబర్ 28: వైఫల్యాల నుంచి నేర్చుకుని జీవితానికి బాటలు వేసుకోవాలని ఫ్లెక్సీ క్లౌడ్ సీఈవో, సహ వ్యవస్థాపకురాలు అనూజా బషీర్ అన్నారు. తూంకుంట మున్సిపాలిటీ పరిధిలోని విశ్వ విశ్వాని ఇనిస్టిట్యూట్ ఆఫ్ సిస్టమ్స్ అండ్ మేనేజ్‌మెంట్‌లోని సీకే.ప్రహ్లాద్ ఆడిటోరియంలో లక్ష్య-2024 శనివారం అట్టహాసంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విజయానికి గమ్యం కంటే ప్రయాణం ముఖ్యమని గుర్తు చేశారు. విద్యార్థులైన, ఉద్యోగులైన వైఫల్యాల నుంచి విజయానికి బాటలు వేసుకోవడం నేర్చుకోవాలన్నారు. ముందుగా 2022-2024 పీజీడీఎం బ్యాచ్ పట్టభద్రులకు పట్టాలను ప్రదానం చేసి కోర్సులో టాపర్గ్, ఫైనాన్స్ విహాగంలో ఆగ్రస్థానాన్ని సాధించిన మాధురి కలకుంట్ల, మార్కెటింగ్ విభాగంలో డోర్కస్ లిల్లీ, హెచ్ఆర్ విభాగంలో బీ మాయా, మొలేటి తేజను సత్కరించారు. ఈ కార్యక్రమంలో టెక్ మహీంద్రా వైస్ ప్రెసిడెంట్ పునీత్‌గుప్తా, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజలకు మౌలిక వసతులు కల్పిస్తాం

ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డికి వినతి పత్రం అందజేస్తున్న నాయకులు

మల్కాజిగిరి, సెప్టెంబర్ 28: ప్రజలకు మౌలిక వసతులు కల్పిస్తామని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. శనివారం బోయిన్‌పల్లిలోని క్యాంప్ కార్యాలయంలో వెంకటాపురం డివిజన్ టెలికాం కాలనీలో సీసీ రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీలు, పార్కు టూల్ రూం ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యేకు నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి మాట్లాడుతూ సీసీ రోడ్లు, డ్రైనేజీ, స్ట్రీట్ లైట్లు ఏర్పాటు చేస్తామని అన్నారు. తాగు నీటికి ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకున్నామని, నీటి సరఫరాను మెరుగుపరచాలని అధికారును ఆదేశిస్తామని అన్నారు.

సర్కిల్‌లోని కాలనీలు, బస్తీలలో అధికారులతో సర్వే చేయించి అవసరమైన కాలనీలు, బస్తీలలో అభివృద్ధిపనులు చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వనాథ్, సుందీప్, కొండల్‌రెడ్డి, రవి, నవనీత తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి రెవెన్యూ సదస్సు ఏర్పాట్లు పరిశీలన

ఏర్పాట్లను పరిశీలిస్తున్న జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి

శామీర్‌పేట, సెప్టెంబర్ 28: రాష్ట్ర స్థాయి రెవెన్యూ సదస్సును జయప్రదం చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి అన్నారు. శామీర్‌పేట నల్సార్ న్యాయ విశ్వ విద్యాలయంలో నిర్వహించనున్న సదస్సు ఏర్పాట్లను శనివారం పరిశీలించారు.

రెవె న్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అధ్యక్షతన ఆదివారం రాష్ట్ర స్థాయి రెవెన్యూ సదస్సు నిర్వహించనున్నట్లు తెలిపారు.

ఈ సదస్సుకు సంబంధిత శాఖల అధికారులు సకాలంలో పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్లు, ఆర్ఐలు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

ఇంటికి పిలిచి..దోపిడీ

- వృద్ధురాలిపై దాడి కేసులో నిందితులు అరెస్టు
- 7 తులాల బంగారం, 30 తులాల వెండి ఆభరణాలు స్వాధీనం
- వివరాలు వెల్లడించిన డీసీపీ కోటిరెడ్డి

వివరాలు వెల్లడిస్తున్న డీసీపీ కోటిరెడ్డి

శామీర్‌పేట, సెప్టెంబర్ 28: వృద్ధురాలిపై హత్యాయత్నం, దోపిడీ కేసు శామీర్‌పేట పోలీసులు ఛేదించారు. వివరాలను శామీర్‌పేట పోలీస్ స్టేషన్‌లో శనివారం నిర్వహించిన ప్రెస్ మీట్‌లో డీసీపీ కోటిరెడ్డి వెల్లడించారు. ఫలక్‌నూమకు చెందిన వనరాసి నర్సింహ, లక్ష్మి దంపతులకు ముగ్గురు కూతుళ్లు, కొడుకు ఉన్నాడు. వీళ్లంతా ఊరూరు తిరుగుతూ యాసిడ్, ఫినాయిల్ అమ్ముకుంటూ జీవనం సాగిస్తూ.. నమ్మినవారిని దోచుకోవడం ప్రవృత్తిగా బతుకుతున్నారు. ఈ క్రమంలో ఈనెల18న మూడుచింతలపల్లి మండలం, జగ్గంగూడ గ్రామంలోని చెవ్వ రాములమ్మ ఇంటికి వచ్చి..తమకు ఇల్లు అద్దెకు కావాలని అడుగగా..ఆమె తమ ఇంటిముందున్న బంగారుస్వామి ఇంటిని ఇప్పించింది. దీంతో ఆమెను నమ్మించిన నిందితులు. ఈనెల 23న తమ పిల్లల పుట్టిన రోజుల వేడుక పేరుతో ఇంటికి పిలిచారు. మద్యం తాగించి వెంటనే ఆమెపై దాడిచేసి హత్యాయత్నానికి పాల్పడి ఆమె ఒంటిపై ఉన్న 7 తులాల బంగారు, 30 తులాల వెండి ఆభరణాలు తీసుకుని పరారయ్యారు. కొద్ది సేపటి తర్వాత మేలుకున్న వృద్ధురాలు కేకలు వేయడంతో చుట్టుపక్కలవారు వచ్చి ఆమెను ఆస్పత్రికి తరలించారు. బాధిత కుటుంబీకుల ఫిర్యాదు మేరకు సీఐ శ్రీనాథ్, డీఐ గంగాధర్‌లు కేసు దర్యాప్తు చేపట్టారు. నిందితులను పట్టుకుని , వారి నుంచి బంగారు, వెండి ఆభరణాలతో పాటు 3 సెల్‌ఫోన్లు, 2 బైక్‌లను స్వాధీనం చేసుకున్నారు. వీరిపై మహబూబ్‌నగర్, మెదక్ ,తదితర ప్రాంతాల్లో మొత్తం 4 దొంగతనాల కేసులు నమోదై ఉన్నట్లు గుర్తించారు. సమావేశంలో పేట్‌బషీర్‌బాగ్ ఏసీపీ రాములు, సీఐ శ్రీనాథ్, డీఐ గంగాధర్, ఎస్ఐలు, ఏఎస్ఐలు, సిబ్బంది ఉన్నారు.

స్వచ్ఛభారత్ ప్రతి ఒక్కరి బాధ్యత

శామీర్‌పేట, సెప్టెంబర్ 28 : స్వచ్ఛ భారత్ ప్రతి ఒక్కరి బాధ్యతని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల జగద్గిరిగుట్ట(శామీర్‌పేట) ప్రిన్సిపాల్ డాక్టర్ ఇష్రత్ అన్నారు. కళాశాలలో శనివారం ఎన్ఎస్ఎస్ క్యాడర్ విద్యార్థులు, వలంటీర్లు స్వచ్ఛభారత్ పేరుతో పరిసరాలను శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో సీటీవో శ్రవంతి, ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్ డాక్టర్ శ్రవంతి, వలంటీర్లు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఓటరు జాబితాను సరిచూసుకోవాలి

శామీర్‌పేట, సెప్టెంబర్ 28: ఫైనల్ ఓటరు జాబితాను సరిచూసుకోవాలని శామీర్‌పేట ఎంపీడీవో మమతాభాయి సూచించారు. ఎన్నికల ప్రక్రియలో భాగంగా శనివారం శామీర్‌పేట మండల పరిషత్ కార్యాలయం, గ్రామ పంచాయతీల్లో ఫైనల్ ఓటరు జాబితాలను ప్రదర్శించారు. కార్యక్రమంలో ఎంపీవో వినూత్న, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు ఉచిత బస్‌పాస్‌ల పంపిణీ

ఘట్‌కేసర్,సెప్టెంబర్28: మున్సిపాలిటీ పరిధిలోని శివారెడ్డిగూడ,కొండాపూర్‌లోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులు దాదాపు రెండు వందకి చైర్‌పర్సన్ ఎం.పావని శనివారం ఉచిత బస్‌పాస్‌లను అందజేశారు. కార్యక్రమంలో నాయకులు,ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం ఎన్నిక

రామంతాపూర్,సెప్టెంబర్ 28: ఉప్పల్ సౌత్ స్వరూప్‌నగర్ సీనియర్ సిటిజన్ నూతన కార్యవర్గాన్ని శనివారం ఎన్నుకున్నారు.అధ్యక్షులు గా ఎం వెంకటేశ్వర్లు, వైస్ ప్రసిడెంట్స్ ఎం.కృష్ణయ్య,పి. సు రేందర్, ప్రధాన కార్యదర్శి ఎంఏ.రహీం,జాయిం ట్ సెక్రటరీలు కె. నర్సయ్య,బి. విశ్వనాధరావు,కోశాధికారి జె. సదానందం,ఆర్గనైజర్స్ కె.రామచందర్,గోన ఫిలిప్,సభ్యులుగా బి.భద్రయ్య,ఇ. వసంత,బి. మల్లేశ్ యాదవ్,పి. సత్యనారాయణ,నామ విశ్వనాథం,ఎం.ఈశ్వరయ్య ఎన్నుకునన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీనియర్ సిటిజన్స్ సమస్యలను పరిష్కరిస్తామన్నారు.

చీర్యాల్‌లో భక్తులకు అన్నదానం

కీసర, సెప్టెంబర్ 28: చీర్యాల్ లక్ష్మీనర్సింహస్వామి ఆలయంలో శనివారం భక్తులకు ఆలయ చైర్మన్ మల్లారపు లక్ష్మీనారాయణగౌడ్ అన్నదానం చేశారు.

జాతీయ లోక్ అదాలత్‌కు విశేష ఆదరణ

ఉప్పల్, సెప్టెంబర్ 28 : జాతీయ న్యాయ సేవాధికార సంస్థ, తెలంగాణ న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి బాలభాస్కర్ రావు శనివారం జాతీయ లోక్ అదాలత్‌ను ప్రారంభించారు. జాతీయలోక్ అదాలత్‌లోజిల్లా వ్యాప్తంగా ఇరువై నాలుగు బెంచీలను ఏర్పాటు చేసి 29సివిల్ కేసులు, 1,42,790అన్ని రకాల క్రిమినల్ కేసులు, 427విద్యుత్ బిల్లుల కేసులతో పాటు 20వేల 643ప్రీ లిటిగేషన్ కేసులను పరిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి బాలభాస్కర్‌రావు మాట్లాడుతూ కేసులను సత్వరమే పరిష్కరించేందుకు జాతీయ లోక్ అదాలత్ ఎంతగానో ఉపయోగపడుతుందని, జాతీయ లోక్ అదాలత్‌కు అనూహ్య స్పందన వచ్చిందన్నారు. లోక్‌అదాలత్‌లో రూ.3.9కోట్ల పరిహారం చెల్లించామని ఆయన పేర్కొన్నారు. ఈ లోక్ అదాలత్‌లో న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కిరణ్‌కుమార్, 1వ అదనపు న్యాయమూర్తిరఘునాథ్‌రెడ్డి, న్యాయమూర్తులు విక్రం, మహేశ్‌నాథ్, రవీందర్, అరుణ్‌తేజ, దేవి మానస, చిరాగ్ మెహత, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు అమరేందర్‌రెడ్డిలతో పాటు న్యాయవాదులు, కక్షిదారులు తదితరులు పాల్గొన్నారు.

న్యాయ సలహాల వివరాలను కక్షిదారులకు అందజేస్తున్న జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి బాలభాస్కర్‌రావు

ఖైదీలకు ఉచిత న్యాయ సాయం అందించేందుకు చర్యలు

ఖైదీల సమస్యలను అడిగి తెలుసుకుంటున్న జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి బాలభాస్కర్‌రావు, కార్యదర్శి కిరణ్‌కుమార్ తదితరులు

ఉప్పల్, సెప్టెంబర్ 28: చర్లపల్లి కేంద్ర కారాగారా న్ని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి బాలభాస్కర్‌రావు, కార్యదర్శి కిరణ్‌కుమార్ శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా ఖైదీల వివరాలు, వారి సమస్యలు, ఖైదీలకు కల్పిస్తున్న సౌకర్యాలను జైలు సూపరింటెండెంట్ రామచంద్రంను అడిగి తెలుసుకున్నారు. కేంద్ర కారాగారంలోని వైద్యశాల పనితీరు, ఖైదీలకు అందిస్తున్న ఆహార వివరాలను వారు జైలు అధికారులను అడిగి తెలుసుకున్నారు. జైలులోని పరిశ్రమలు, ఖైదీలకు కల్పిస్తున్న ఉపాధి అవకాశాలు, శిక్షణలను వారు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర కారాగారంలో శిక్ష అనుభవిస్తున్న ఖైదీలకు ఉచితం న్యాయ సహా యం అందించేందుకు తగుచర్యలు తీసుకుంటామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సూపరింటెండెంట్లుశశికాంత్, శ్రీనునాయక్, రత్నం, జైలర్లు, డిప్యూటీ జైలర్లు, సిబ్బంది, ఖైదీలు తదితరులు పాల్గొన్నారు.

భగత్‌సింగ్‌కు నివాళి

ఈసీఐఎల్‌లో భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వీఎస్‌బోస్, నేతలు

కాప్రా, సెప్టెంబర్ 28 ఏఐవైఎఫ్ జిల్లా సమితి ఆధ్వర్యంలో భగత్‌సింగ్ జయంతి సందర్భంగా ఈసీఐఎల్ నీలం రాజశేఖర్ రెడ్డిభవన్‌లో సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వి.ఎస్.బోస్, ఇతర నేతలు భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళుర్పించారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు, కార్యదర్శి సల్మాన్ బేగ్,టి.సత్యప్రసాద్, గిరి బాబు, శేఖర్, సంధ్య, మెహర్,శ్రీనివాస్, పూజిత, ప్రీతం, భార్గవి, ఏఐఎస్ఎఫ్ నేతలు మహేష్,పవన్, హారిక తదితరులు పాల్గొన్నారు.

జవహర్‌నగర్: సీపీఐ కాప్రా మండల కార్యదర్శి యాదగిరి ఆధ్వర్యంలో శనివారం జవహర్ నగర్ కార్పొరేషన్‌లో భగత్‌సింగ్ జయంతి సందర్భంగా సీపీఐ మేడ్చల్ జిల్లా కార్యవర్గసభ్యుడు తోటపల్లి శంకర్, భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

ప్రభుత్వం హామీలు అమలు చేయాలి

రామంతాపూర్, సెప్టెంబర్ 28: ఉప్పల్ ఏ శాఖ కార్యదర్శిగా మేకల అశోక్‌రెడ్డి శనివారం ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మేకల అశోక్ రెడ్డి,ఉప్పల్ సర్కిల్ సీపీఎం కార్యదర్శి జె. వెంకన్న మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారమే దిశగా పార్టీ పనిచేస్తుందన్నారు. పేదల ఇండ్లను కూల్చితే నిర్వాసితులకు తాము అండగా ఉంటామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన 6 హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. చిలుకానగర్‌లో రోడ్ల పరిస్థితి అధ్వానంగా ఉందన్నారు. ఈకార్యక్రమంలో ఎస్. నాగరాజు,ఎన యాకయ్య,రాఘవరావు,శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

నేడు ఉచిత వైద్యబిరం

రామంతాపూర్,సెప్టెంబర్ 28 : ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పుట్టిన రోజును పురస్కరించుకొని ఆదివారం రామంతాపూర్ రాజేంద్రనగర్ కమ్యునిటీ హాల్‌లో ఉచిత వైద్యశిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు డివిజన్ అధ్యక్షులు బండారు వెంకట్‌రావు తెలిపారు. ఉదయం 10 గంటలకు వైద్యశిబిరం ప్రారంభమవుతుందన్నారు.మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్, కార్పొరేటర్ శ్రీవాణి హాజరవుతారని ప్రజలు ఉచిత వైద్యశిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

రేవంత్‌రెడ్డి పిచ్చి వేశాలు మానుకో

మేడ్చల్ రూరల్, సెప్టెంబర్ 28: రేవంత్‌రెడ్డి చెప్పిన మాటలు నమ్మి ఓటేసి గెలిపించిన కర్కశ తెలంగాణ ప్రజలు కన్నీరు కారుస్తున్నారని స్థానిక ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీలోని పాకాని చెరువు స్థలాన్ని రెండు రోజుల క్రితం హైడ్రా సర్వే చేసిన సందర్భంగా ఆ చెరువు వద్దకు శనివారం వెళ్లి అక్కడి బాధితులను ఎంపీ కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రజలు ఏడిస్తేనే సీఎం రేవంత్‌రెడ్డికి నిద్ర పడుతున్నటున్నదని, ఇది సైకో లక్షణమని ఆయ న ఆరోపించారు. గుండ్